RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు

సంప్రదించండి

7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 114 గురువారం, ఫిబ్రవరి 20 2025 , పేజీలు - 4 వెల : 2/- https://epaper.manaprajaprathinidhi.com PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH



## ఛత్రపతి శివాజీకి సిఎం రేవంత్ ఘన నివాళి

/హైదరాబాద్,ఫిబ్రవరి19: ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. భారత దేశానికి అపారమైన సేవలు అందించిన శివాజీ మహారాజ్ వీరత్వం, పరిపాలనా నైపుణ్యం స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ

వివరాలు 2లో

## పకడ్బందీగా ఎల్ఆర్ఎస్ అమలు

- ఎల్ఆర్ఎస్‌పై మంత్రుల సమీక్ష



/హైదరాబాద్,ఫిబ్రవరి19: అనధికార లేఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తెచ్చిన ఎల్.ఆర్.ఎస్.ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్ఆర్ఎస్ పై డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,

వివరాలు 2లో



## ఢిల్లీ సిఎంపై వీడిన ఉత్కంఠ

- రేఖాగుప్తాను ఎంపిక చేసిన బిజెపి
- ఆమోదించిన బిజెపి శాసనసభా పక్షం
- ప్రధాని మోడీ అధ్యక్షతన బిజెపి భేటీలో నిర్ణయం
- నేడు రామ్‌లీలా మైదానంలో సిఎంగా రేఖాగుప్తా ప్రమాణం

/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19: ఢిల్లీ సీఎం ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. షాలీమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాను బీజేపీ ఎమ్మెల్యేలు సీఎంగా ఎన్నుకున్నారు. రామ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమంలో ఆమె ఢిల్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు. ముందునుంచీ ఆమె పేరుపైనే ప్రధాని మోడీ,అమిత్ షాలు మొగ్గు చూపారు. విద్యార్థి దశ నుంచి బిజెపి రాజకీయాలతో పెనవేసుకున్న రేఖాగుప్తాను బిజెపి అధిష్టానం గుర్తించి సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. ఢిల్లీ ఎన్నికలు 5న జరగగా ఫిబ్రవరి8వ తేదీన ఫలితాలు వెల్లడైనప్పటినుంచి ఢిల్లీ సీఎంగా బీజేపీ ఎవరిని ఎంపిక చేస్తుందనే ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. ఈ క్రమంలో బుధవారం సమావేశమైన బీజేపీ శాసనసభ పక్షం సీఎం అభ్యర్థిని ఎన్నుకుంది. రేఖాను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. గురువారం రామ్‌లీలా మైదానంలో జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి

## సిఇసిగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్



/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్(సిఈసి)గా జ్ఞానేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మార్చి 2024 నుండి ఎన్నికల కమిషనర్‌గా ఉన్న ఆయన సోమవారం నాడు సిఈసిగా పదోన్నతి పొందారు. మంగళవారం పదవీ విరమణ చేసిన రాజీవ్ కుమార్ స్థానంలో జ్ఞానేష్ కుమార్ పోల్ ప్యానెల్ అధిపతిగా నియమితులయ్యారు. అయితే ఆయన నియామకాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. అర్ధరాత్రి సమయంలో సీఈసీ పేరు ప్రకటించడమేంటి? అని నిలదీసింది. ఇక ఆయన నియామకాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. బుధవారం విచారణకు రానున్నాయి.

## వివిధ రాష్ట్రాలకు వరదసాయం నిధులు విడుదల

- ఎపి, తెలంగాణకు కూడా అందులో కేటాయింపులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: గత ఏడాది సంభవించిన విపత్తులు, వరదలకు సంబంధించిన సాయాన్ని కేంద్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ

వివరాలు 2లో





- అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పార్టీ సభ్యత్వ నమోదు, ప్లీనరీపై చర్చ
- బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కెసిఆర్

## వందశాతం మళ్లీ మనదే అధికారం

/హైదరాబాద్,ఫిబ్రవరి19: తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక దృష్టి పెడతానని కేసీఆర్ అన్నారు. బుధవారం ఉదయం బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ .. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్టోబర్, నవంబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగింది. భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణపై, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరి అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానాన్ని పార్టీ నేతలకు గుర్తు చేశారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

వివరాలు 2లో



## వనపర్తి జిల్లాలో బర్డ్‌ఫ్లూ కలకలం..

- 4వేలకుగా పైగా చనిపోయిన కోళ్లు
- సమాచారం ఇచ్చినా పట్టించుకోని అధికారులు

వనపర్తి,ఫిబ్రవరి19: జిల్లాలోని బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో శివకేశవరెడ్డి అనే రైతుకు చెందిన కోళ్ల ఫామ్‌లో 4000 కోళ్లు మృత్యువాతపడ్డాయి. బర్డ్ ఫ్లూ వ్యాధితో ఇంత పెద్ద సంఖ్యలో కోళ్లలో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఎప్పటి లాగే బుధవారం ఉదయం రైతు శివకేశవరెడ్డి కోళ్లఫామ్‌కు వచ్చి చూడగా వేల సంఖ్యలో కోళ్లు చనిపోయి కనిపించాయి. దీంతో వాటిని గుంతలో

వివరాలు 2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావుకు ఊరట

- కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే



/హైదరాబాద్,ఫిబ్రవరి19: ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, రాధా కిషన్‌రావుకు హైకోర్టులో ఊరట లభిం చింది. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే ఇచ్చింది. పిటిషన్‌పై తదుపరి విచారణ చేపట్టే వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని న్యాయస్థానం స్టే విధించింది. తన ఫోన్ ట్యాప్ చేశారంటూ రియల్టర్ చక్రధర్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. ఈ కేసులో హరీశ్‌రావు వద్ద గతంలో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఎఫ్ఐఆర్ క్వాష్ చేయాలని హరీశ్‌రావు, రాధాకిషన్‌రావు పిటిషన్ దాఖలు చేయగా.. అరెస్టు చేయొద్దని గతంలోనే హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈకేసులో ప్రభుత్వం తరపున వాదనల కోసం లాయర్ సిద్ధార్థ లూథ్రా వస్తారని పీపీ తెలిపారు. మరో కేసులో లూథ్రా బిజీగా ఉన్నందున వాదనలకు పీపీ సమయం కోరారు. విచారణను హైకోర్టు మార్చి 3వ తేదీకి వాయిదా వేసింది.

## సైబర్ నేరాల నుంచి ప్రజలను కాపాడడమే లక్ష్యం

- సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ ముగింపులో డిజిపి జితేందర్

వివరాలు 2లో





వివరాలు 2లో

## పగటి కలలుకంటున్న గులాబీ నేత

- మళ్లీ అధికారంలోకి రావడం కల్ల
- విమర్శలు గుప్పించిన మంత్రి పొంగులేటి




వివరాలు 2లో

## 24న పిఎం కిసాన్ 19వ వాయిదా చెల్లింపు

# ఛత్రపతి శివాజీకి సిఎం రేవంత్ ఘనంగా నివాళి

(మొదటి పేజీ తరువాయి)

తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహ సాలు, పరిపాలనా విధానాలు నేటితరానికి మార్గదర్శక ంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సేవలో ప్రతి నాయకుడు పని చేయాలని నేతలు సంకల్పం వ్యక్తం చేశారు. ఇక దేశవ్యాప్తంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా ఆరాధ్య దైవంగా కొలిచే మహారాష్ట్ర ప్రజలు వాడవాడన సంబరాలు జరుపుకున్నారు.

## వివిధ రాష్ట్రాలకు వరదసాయం నిధులు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఐదు రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు సాయాన్ని ఆమోదించింది. 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశాతో పాటు నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులకుగానూ మోడీ సర్కార్ ఆయా రాష్ట్రాలకు విపత్తు సాయంపై అందజేసింది. ఏపీ, తెలంగాణలో ఆకస్మిక వరదలు రావడంతో పాటు కొండ చరియలు విరిగి పడటం లాంటి ప్రకృతి విపత్తులు జరిగిన మిగితా మూడు రాష్ట్రాలకు కలిపి నిధులు రిలీజ్ చేసింది.తాజాగా, కేంద్ర ప్రభుత్వం అదనంగా కేటాయించిన మొత్తం నిధులు రూ. 1554.99 కోట్లలో ఏపీకి రూ. 608.08 కోట్లు, తెలంగాణకు రూ. 231. 75 కోట్లు.. త్రిపురకు రూ. 288.93 కోట్లు, ఒడిశాకు రూ. 255.24 కోట్లు, నాగాలాండ్ కు 170. 99 కోట్ల రూపాయలను విడుదలకు నిర్ణయం తీసుకుంది. కాగా, గతేడాది వరదలు, విపత్తు కారణంగా నష్టపోయిన రాష్ట్రాలకు ఇప్పటికే కొన్ని నిధులు విడుదల చేయగా.. నష్టపోయిన ప్రాంతాల్లో కేంద్ర బృందాలు పర్యటించి నివేదికలు ఇచ్చిన మరో ఐదు రాష్ట్రాలకు అదనంగా నిధులను కేటాయించింది.

## పకడ్బందీగా ఎల్ఆర్ఎస్ అమలు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీధర్ బాబు బుధవారం సమీక్ష నిర్వహించారు. గత నాలుగేళ్లుగా ఎ÷-లాట్లు కొనుగోలు చేసిన వారికి కూడా క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. పది శాతం ఎ÷-లాట్లు రిజిస్టరైన లేఅవుట్లలో మిగిలిన ఎ÷-లాట్ల క్రమబద్ధీకరణకూ అవకాశం ఇవ్వనున్నారు. మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ ఫీజు చెల్లిస్తే 25శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. నిషేధిత జాబితాలోని భూముల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులు ఆదేశించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దే చెల్లింపులు చేసి ఎ÷-లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి రూ. 4.20 లక్షల కోట్లు జరిమానా వేసిన తప్పులేదు : కేటీఆర్

**సూర్యాపేట,ఫిబ్రవరి19:** సింగపూర్ పార్లమెంట్‌లో రెండు అబద్ధాలు చెప్పిన ఎంపీకి 14వేల డాలర్ల జరిమానా విధించిన విషయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తావించారు. మరి కాళేశ్వరం గురించి, రాష్ట్ర అప్పుల గురించి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి, రైతు రుణమాఫీ గురించి, రైతు బంధు గురించి, నాలుగు వేల పింఛన్లు అని, మహిళలకు రూ.2500 అని.. ఇలా 420 అబద్ధాలు చెప్పిన ముసలి నక్క కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి 4.20 లక్ష కోట్ల జరిమానా వేసిన తప్పులేదని విమర్శించారు. పార్లమెంటరీ కమిటీ ముందు అబద్ధాలు చెప్పినందుకు భారత సంతతికి చెందిన సింగపూర్ ఎంపీ ప్రీతమ్ సింగ్ (48)కి అక్కడి కోర్టు జరిమానా విధించింది.

## 24న పిఎం కిసాన్ 19వ వాయిదా చెల్లింపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 19వ వాయిదాను రైతులకు ఈ నెలలో చెల్లించ నున్నట్లు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలియవచ్చింది. పిఎం కిసాన్ యోజన 19వ వాయిదా చెల్లింపులు ఈ నెల 24 నుంచి జరుగు తాయని ఆ వర్గాలు తెలిపాయి. అదే రోజు ప్రధాని మోడీ బీహార్ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని మోడీ బీహార్‌లో కొన్ని వ్యవసాయ కార్యక్రమాలకు హాజరు కావలసి ఉంది. ఆయన పలు రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులను కూడా ప్రారంభించవచ్చు.

## వనవర్తి జిల్లాలో బర్డ్‌ఫ్లూ కలకలం..

(మొదటి పేజీ తరువాయి)

పోద్చేశారు. అయితే నాలు గువేళ్ల కోళ్ల మృతిపై వెటర్నరీ అధికారులకు రైతు సమాచారం ఇచ్చాడు. అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో రైతు ఆగ్రహం వ్యక్తం చేశాడు. కోళ్లు చనిపోవడంపై రైతు మాట్లాడుతూ.. ఇన్ని కోళ్లు చనిపోవడానికి కారణం ఏంటో చెప్పాలని.. తనకు న్యాయం చేయాలని కోరారు. బర్డ్ ఫ్లూ వల్లే కోళు చనిపోయాయని అనుకుంటున్నానని.. దానిపై అధికారులు నిర్ధారణ చేయాలన్నారు. ప్రతీసారి తనకు కోళ్లపై లాభం వచ్చేదని.. కానీ ఈసారి మాత్రం పూర్తి నష్టపోయాయనని న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు. కాగా.. 5500 కోళ్ల కెపాసిటీతో నిర్మించిన శివకేశవరెడ్డికి చెందిన కోళ్లఫామ్‌లో నాలుగువేల కోళ్లు మృత్యువాతపడ్డాయి. ఈ కోళ్లను ప్రీమియర్ కంపెనీ నుంచి సాకుతున్నాడు రైతు. అయితే నిన్నటి నుంచి కోళ్లు చనిపోవడాన్ని గుర్తించిన శివకేశవ రెడ్డి కంపెనీ యాజ మాన్యానికి ఫోన్‌లో సమాచారం అందించారు. అయితే దీన్ని తేలిగ్గా తీసుకున్న కంపెనీ యాజమన్యం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రైతుకు చెప్పింది. అయితే బర్డ్ ఫ్లూగా అనుమానించిన శివకేశవరెడ్డి నిన్న చనిపోయిన 500 కోళ్లను గొయ్యి తీసి పాతిపెట్టాడు. దాదాపు 4000 కోళ్లు మృత్యువాత పడటంతో వాటిని కూడా గోతి తీసి పాతిపెట్టాడు రైతు. ఇలా వరుసగా కోళ్లు చనిపోవడంపై పశుసంవర్ధక శాఖ అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామంలో పౌల్ట్రీ రైతులు ఆందోళనకు దిగారు.

## సైబర్ నేరాల నుంచి ప్రజలను కాపాడడమే లక్ష్యం

**/హైదరాబాద్,ఫిబ్రవరి19:** సైబర్ మోసాల నుంచి ప్రజలను కాపాడడం తమ బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ అన్నారు. ప్రతిష్టాత్మక సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సైబర్ నేరాలు పెరిగిపోయాయని.. సైబర్ నేరగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఇటీవలే రాష్ట్రంలో దేశంలో వేల సంఖ్యలో కేసులు నమోదు అవుతున్నాయని తెలిపారు. చాలామంది అమాయకులు మోస పోతున్నారన్నారు. సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ కి 14 రాష్ట్రాల నుంచి స్టూడెంట్స్, నిపుణులు రావడం సంతోషంగా ఉందని డీజీపీ జితేందర్ తెలిపారు.

# ఢిల్లీ సిఎంపై వీడిన ఉత్కంఠ

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరవుతారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ జాతీయ కార్యదర్శి ఓపీ దన్కర్‌ను బీజేపీ అధిష్టానం నియమించింది. ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశమైన ఈ ఇద్దరు పరిశీలకులు శాసనసభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అదే సమయంలో అధిష్టానం నిర్ణయాన్ని సభ్యుల ముందుంచారు. చివరిగా ఏకగ్రీవంగా రేఖా గుప్తా పేరును ఢిల్లీ సీఎంగా ఎన్నుకున్నారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు విడుదలై 12 రోజులు పూర్తయినా.. సీఎం ఎవరనేదానిపై క్లారిటీ రాలేదు. బీజేపీ శాసనసభపక్ష సమావేశం జరగడానికి ముందువరకు కూడా పది పేర్లు వినిపించాయి. ముందుగానే బీజేపీ అధిష్టానం ఢిల్లీ సీఎం ఎవరనేదానిపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ ఆ పేరు బయటకు రాకుండా చివరవరకు గోప్యత పాటించింది. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం నియమించిన పరిశీలకులు ఎమ్మెల్యేల సమావేశంలో అధిష్టానం నిర్ణయాన్ని వెల్లడించారు. బీజేపీ హైకమాండ్ నిర్ణయానికి ఎమ్మెల్యేలంతా ఓకే చెప్పడంతో ఎలాంటి వివాదం లేకుండా ఢిల్లీ సీఎం ఎంపిక జరిగిపోయింది. ముఖ్యంగా రేఖా గుప్తా, ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షుడు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయ్, పవన్ శర్మ, ఆశిష్ సూద్, శిఖా రాయ్, పర్వేష్ సాహిబ్ సింగ్, రవీంద్ర ఇంద్రరాజ్ సింగ్, కైలాష్ గంగ్వాల్, అనిల్ గోయల్, రాజ్ కుమార్ భాటియా పేర్లు వినిపించాయి. అనూహ్యంగా రేఖ గుప్తాను బీజేపీ ఢిల్లీ సీఎంగా ఎంపిక చేసింది. గతంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ఘడ్ సీఎంల

# అక్రమ ఇసుక రవాణాను సమర్ధవంతంగా అరికట్టాలి

## : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా** భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయం జిల్లాలో అక్రమ ఇసుక రవాణా ను అరికట్టేందుకు అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయా లని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు చేపడుతున్న చర్యలలో భాగంగా బుధవారం రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ భద్రాచలం నాగారం(పాల్వంచ) వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్పోస్టులతో పాటు చర్ల మండలంలోని



మొగళ్లపల్లి,వీరాపురం,చింతకుంట ఇసుక ర్యాంపులను సందర్శిం చారు. ఈ సందర్భంగా అక్కడ విధులలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. ప్రస్తుతం ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ర్యాంపుల నుండి ఇసుక తరలించే విధానాన్ని పరిశీలించారు.

# మండలానికో నమునా ఇందిరమ్మ ఇల్లు....

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :**మేస్త్రీలకు ఇంజనీరింగ్ నిపుణులతో కలెక్టరేట్ లో శిక్షణ అందించేందుకు ఏర్పాట్లులి ఇందిరమ్మ ఇల్లు గృహ మోడల్ నమూనా ఇల్లు నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖమ్మం ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా మండలానికో నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం తరుణిహాట్ ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇల్లు నిర్మించే స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇళ్ళు నిర్మాణం ప్రతి లబ్దిదారులకు మంచి మంచి భరోసా ఇచ్చే విధంగా ఉండాలని అన్నారు. మండ ల ప్రజలు ఇక్కడకి వచ్చి నిర్మించిన ఇంటి ని పరిశీలించి వారి స్థలాల్లో నిర్మించుకు నేందుకు వీలుగా నమూనా ఇల్లు ఉండాల ని తెలిపారు. స్వంత ఇల్లు, ప్రతి పేదవాని కల అని,అది నెరవేరే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళు పద్ధతి ప్రకారం నిర్మించేందుకు మేస్త్రీలకు అవసరమైన శిక్షణను ఇంజనీరింగ్ నిపుణులతో అందించే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ పరిశీలన సందర్భంగా హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసిల్దారు రాంప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండిగో సేవ ఉత్సవ్ వారి సౌజన్యంతో

## దిర్శించర్ల స్కూల్ కు పెయింటింగ్

**నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక):** దిర్శించర్ల ప్రాథమిక పాఠశాలకు దాదాపు రెండు లక్షల ఖర్చుతో ఇండిగో కలర్స్ కంపెనీ పెయింటింగ్ వేయించడం జరిగింది దీనికి వెంగమాం బ ట్రేడర్స్ నేరేడుచర్ల .పచ్చ వెంగళరావు బ్రదర్స్ గైడెన్స్ తో పాఠశాల మొత్తం కూడా పెయింటింగ్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనియన్ 40 మంది పెయింటర్స్ ఉచితంగా పెయింటింగ్ వేశారు వారికి పాఠశాల తరఫున ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. అంబేద్కర్ పెయింటింగ్ అసోసియేషన్ అధ్యక్షులు వరాల సైదులు గౌరవాధ్యక్షులు పంగా వెంకన్న పాల్గొన్నారు. ఇండిగో సేవ



ఉత్సవ మేనేజర్ సాగర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంత పాఠశాలను అభివృద్ధి చేయడమే మా యొక్క ఇండిగో పెయింటింగ్ కంపెనీ ఉద్దేశమని తెలియజేశారు పేద పిల్లల ముఖములో ఆనందం చూడటమే కంపెనీ ఉద్దేశం అని తెలియజే శారు.ఇంకా ఇలాంటి స్కూలు ఎక్కడైనా ఉంటే మాకు తెలియ జేయగలరని ఎంఈఓ కు విన్నవించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి సోమ సుందర్ రెడ్డి ,మండల విద్యాధికారి పుత్తూరు సత్యనారాయణ రెడ్డి మరియు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బట్టుమదు పాఠశాల చైర్మన్ కిరణ్మయి పెయింటర్స్ ,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నాగవాణి స్వాతి చల్ల ప్రభాకర్ రెడ్డి సంధ్య మరియు పాఠశాల సిబ్బంది అంజయ్య ,మాధవి పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధితో ఉపాధిలో మెరుగ్గా రాణించాలి

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :** జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అందించిన తోడ్పాటు అవకాశాలను ఉపయో గించుకొని పదిమందికి ఉపాధి ఇవ్వాలిలి అద్భుతమైన రుచితోటీ బాగుంది చెల్లెమ్మ అంటూ కితాబిచ్చిన జిల్లా కలెక్టర్ ప్రజలలో నమ్మకం కలిగిస్తూ నాణ్యతను పెంచుతూ వ్యాపారాలను విస్తరిం చుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ లోని తరుణ్ హాట్ సమీపంలోని ఇందిరా మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. స్త్రీ టీ స్టాల్ నిర్వహకురాలుతో కలెక్టర్ ముచ్చటించారు. మంచి సెంటర్ లో టీ స్టాల్ పెట్టారు ఏలా నడుస్తుంది, ఇంకా ఏమైనా వ్యాపారం విస్తరించాలని ఉందా మేము అండగా ఉంటాం.. దైర్యంగా ముందు అడుగు వేయాలని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఇక్కడ ఏన్ని రకాల టీ లు అమ్ముతున్నారు. ప్రస్తుత ఉన్న కాలాన్ని అను గుణంగా ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని నాణ్యతను ఉంచుతూ, నమ్మకాన్ని పెంచుకోవాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధితో స్వంత బలం మీద ఉపాధి పొందడమే కాక పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. టీ స్టాల్ నిర్వహకురాలి కోరిక మేరకు కలెక్టర్ టీ సేవించారు. టీ అద్భుత మైన రుచితో బాగుంది చెల్లెమ్మ అంటూ కలెక్టర్ కితాబు ఇచ్చారు. మహిళలు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో ఇంది రా మహిళా శక్తిలో భాగంగా స్త్రీ టీ స్టాల్స్, మిల్క్ పార్లర్, పాడి పశువుల యూనిట్ లు, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, మైక్రో ఎంటర్ ప్రైజ ెస్, క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిరంతరం పర్యవ ేక్షణ చేస్తూ స్త్రీ టీ క్యాంటీన్ మంజూరు చేసి నిర్వాకులకు వ్యాపా రంలో తోడుగా అధికారులు ఉంటున్నారని అన్నారు.యూనిట్ కేటాయించాక ఏ మేరకు లాభాలు ఉంటాయనే అంశంతో పాటు వాటి నిర్వహణ, లాభాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. మహిళ లు స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశ్యంతో స్త్రీ టీ క్యాంటీన్లు ఖమ్మం బ్యాండ్ ఉండే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం తరపున యూనిట్ గ్రౌండ్ చేసి, స్థల గుర్తింపు, ఏమేం అమ్మాలి, నాణ్యతపై క్షుణ్ణంగా చర్చించి , శిక్షణ ఇప్పించాకే వారికి అర్థిక సహాయం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

# లింగమతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి పూజలు


- అన్ని మతాలను గౌరవించే సంస్కృతి కాంగ్రెస్‌దని వ్యాఖ్య

**సూర్యాపేట,ఫిబ్రవరి19:** దురాజ్ పల్లిలో జరుగుతున్న లింగమంతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం సెక్యూలర్ విధానాన్ని పాటిస్తుందని, అన్ని మతాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు. మాది సెక్యూలర్ ప్రభుత్వమని, మాకు అన్ని పండుగలు సమానమేనని అన్నారు. ప్రజలందరికీ సమాన న్యాయం అందించడమే మా ధ్యేయం అని తెలిపారు.బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన ఆయన, ఓట్ల కోసం దేశాన్ని విడగొట్టే పార్టీ బీజేపీ.. వాళ్లకు మా గురించి మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్యానించారు. అలాగే, తెలంగాణలో కాంగ్రెస్ పాలన మరింత బలోపేతం అవుతుందని, వచ్చే 20 ఏళ్ల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే బీసీని సీఎం చేస్తామని చెప్పిన బీజేపీ, ఓ బీసీ నేత పార్టీ అధ్యక్షుడిగా ఉన్నా అతన్ని పక్కన పెట్టిందని చెప్పుకొచ్చారు. వాళ్ల నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని కోమటిరెడ్డి విమర్శించారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పి ప్రజలను నమ్మించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలు, ఇప్పుడు వాస్తవాన్ని అర్థం చేసుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మంత్రి రాకతో దురాజ్ పల్లి లింగమంతుల జాతర వైభవంగా సాగుతోంది.

# శివాజీ జయంతి వేడుకలు

## నారాయణఖేడ్ లో

**చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్**



**మనప్రజాప్రతినిధి//నారాయణఖేడ్:** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు సందర్భంగా బుధవారం నారాయణఖేడ్‌లోని శివాజీ చౌక్‌లో చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ పుష్పాంజలి అర్పించారు . ఈ సందర్భంగా న్యాయవాది మోహీద్ పటేల్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ దేశానికే గర్వకారణమని కొనియాడారు, భారత దేశానికి అపారమైన సేవలు అందించిన శివాజీ మహారాజ్ వీరత్వం స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు మజహర్, అబ్దుల్ జబార్, అమీర్ ఖాన్, షేక్ అంజద్, ఇమ్రాన్, అమీర్ ఖాన్, అహద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి రంగంలో అభివృద్ధి చెందాలి

**వడ్ల నవీన్ కుమార్**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 19 :** మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని మక్కారాజ్ పేట్ గ్రామం లో నూతనంగా ఏర్పాటు చేసిన వై జంక్షన్ ఫ్యామిలీ దాబా ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఈ సందర్బంగా తాను మాట్లాడుతూ యువత నేటి సమాజంలో ప్రభుత్వ ఉద్యోగాల తో పాటు ప్రైవేట్ రంగ సంస్థలు, స్వయం ఉపాధి రంగాలను ఎన్నుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, జనరల్ సెక్రటరీ మొజామిల్ , యూత్ అధ్యక్షులు మెహన్ నాయక్,కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, కాషాబోయిన మహేష్, కొండి శ్రీనివాస్, ధాబా హెూనార్ గోగు లోత్ రవి పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు ఘనంగా



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**ఉమ్మడి కొండపాక మండల వ్యాప్తంగా చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా పలు గ్రామాలతో పాటు హిందూ వాహిని, ఆరెకుల సంక్షేమ సంఘ సభ్యులు దుద్దెడ, అంకిరెడ్డిపల్లి, వెలికట్ట, ఆరేపల్లి,రవీందర్ నగర్ గ్రామాలలో ని పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించి, దుద్దెడ బస్టాండ్ వద్ద, అంకిరెడ్డి పల్లి గ్రామంలో ఉన్న శివాజీ విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించి,పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా మన దేశంపై దండయాత్ర చేసిన మొఘల్ లను గడగడలాడించిన యోధుడు,మరాఠా వీరుడు చత్రపతి శివాజీ అని కొనియాడారు, హిందూ ధర్మాన్ని ఆచార సాంప్రదాయాలనుకాపాడిన దీశాలి, సనాతన ధర్మ రక్షకుడు హిందూ సామ్రాట్, గెరిల్లా యుద్ధ నిపుణుడు ఛత్రపతి శివాజీ అంటూ ఆయన ఘన చరిత్రని మనతో పాటు మన పిల్లలకి కూడా చిన్న వయసు నుండే తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన ఆడపడుచులు, ఆరెకుల సంఘ సభ్యులు, హిందూ వాహిని సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**మనప్రజాప్రతినిధి// తిరుమలగిరి:** తాటిపాముల గ్రామంలో ఛత్రపతి శివాజీ యూవసేన యూత్ ఆధ్వర్యంలోఛత్రపతి శివాజీ గారి జన్మదిన సందర్బంగా జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేయడం ఆ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యూత్ ఉపాధ్యక్షులు , కారుపోతుల మధు గారు,యూత్ జెండా ను ఆవిష్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు అలాగే, అందులో పాల్గొన్నావారు అధ్యక్షులు,రేగుల అనిల్, కార్యదర్శిగా,రాంపల్లి నవీన్ ఇట్టబోయిన కుమార్, కారుపోతుల నరేష్,ఇట్టబోయిన గణేష్,కారుపోతుల యకన్న బీసు ఉదయ్, సందీప్, ఉమేష్,ఉదయ్,ప్రధానోపాధ్యాయులు గారు విద్యార్థిని విద్యార్థులు తాటిపాముల గ్రామ పెద్దలు. యూవజన సంఘాలు యూత్ సబ్యులు పల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పట్టభద్రుల సమస్యల పరిష్కారం



డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి



**మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:** ఈనెల 27న జరిగే కరీంనగర్ ఆదిలాబాద్ నిజాంబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వేరే పార్టీకి అడిగే నైతిక హక్కు లేదని మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో పట్టభద్రులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టుబద్రులు ఆలోచించి ఓటు వేయాలని కాంగ్రెస్ అభ్యర్థి ఊటూరి నరేందర్ రెడ్డిని గెలిపిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని కరీంనగర్ మెదక్ అదిలాబాద్ నిజాంబాద్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ పట్టుభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఆదరించి గెలిపిస్తేనే అన్ని విధాల మేలు జరుగుతుందన్నారు, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో నరేందర్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత పట్టబధులపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఎక్స్ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూమిరెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్, గజ్వేల్ నియోజకవర్గం మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్, కొండపాక మండల ఎక్స్ ఎంపీపీ కనుక రాములు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అవగాహన



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 19** :ఇటీవల కాలంలో పెరిగిపోతున్న సైబర్ నేరాలపై విద్యార్థులకు ,యువత కు జిల్లా ఎస్ పి ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, చేగుంట ఎస్ ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి, ఆధ్వర్యంలో ఏఎస్ఐ రాంబాబు అవగాహన కల్పించారు. బుధ వారం మండలంలోని వడియారం గ్రామం లో విద్యార్థులకు, యూవతి, యూవకులకు, సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కొద్ది నెలలుగా నమోదవుతున్న సైబర్ నేరాలను పరిశీలిస్తే బాధితుల్లో ఎక్కువగా డిజిటల్ అరెస్టు బాధితులు వుంటున్నారని దీనిని నివారించేందుకే విద్యార్థులను, యూవతి, యూవకులకు చైతన్యపరచాలని లక్ష్యంతో కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ముఖ్య%శీ%గా ప్రస్తుత కాలంలో ఎక్కువ గా ప్రజలు మోసపోయి చాలా డబ్బులు పోగొట్టుకున్న డిజిటల్ అరెస్టు కు సంబంధించిన సైబర్ క్రైమ్ ఎలా జరుగు తుంది ప్రజలు ఎలా మోసపోతున్నారు అనే దాని గురించి వారికి వివరించారు. అసలు డిజిటల్ అరెస్టు పోలీసు వారు చేయరని, డిజిటల్ అరెస్టు కాల్స్ వస్తే www. cybercrime. gov.in, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు.ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఏఎస్సై రాంబాబు, కానిస్టేబుల్ విద్యార్థులు, యూవతి యూవకులు పాల్గొన్నారు

# ఛత్రపతి స్ఫూర్తితో అంతరాలు లేని సమాజంకై కృషి చేయాలి

**బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):** మత సామరస్యాన్ని నెలకొల్పిన చత్రపతి శివాజీ మహారాజ్ ని స్మరించుకొని ఆయన ఆశయాలు, లక్ష్యాల కోసమే పోరాడుదామని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు పిలుపునిచ్చారు. ఛత్రపతి శివాజీ 395వ జయంతిని బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. చత్రపతి శివాజీ 395 వ జయంతి హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయంలో నిర్వహించిన సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణలు సంయుక్తంగా మాట్లాడుతూ మహారాష్ట్రలో 16వ శతాబ్దంలో ఉన్న వైదిక, బ్రాహ్మణీయ ఆధిపత్య కులాలు మాత్రమే రాజ్యాన్ని పరిపాలించాలి, శూద్రులు రాజ్యానికి పరిపాలించడానికి వీలు లేదు అనే సంస్కృతిని ధిక్కరిస్తూ పిష్వాలా వ్యతిరేకంగా మహారాష్ట్రలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పిన శూద్ర కులాల, కార్మిక వర్గం ప్రజల ప్రతినిధి చత్రపతి శివాజీ అని వారు అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించక ముందు సిద్ధించిన తర్వాత కొంతమంది బ్రాహ్మణీయ భావజాలం కలిగిన రాజకీయ నాయకులు, పార్టీలు శివాజీని హిందూ ధర్మాన్ని, మతాన్ని ముస్లిం రాజుల నుంచి కాపాడిన వ్యక్తిగా ముస్లిం వ్యతిరేకిగా చరిత్రను వక్రీకరించారని ఆయన తెలిపారు. చత్రపతి సైన్యంలో అన్ని మతాలకు అన్ని కులాలకు సమానమైన ప్రాధాన్యం ఇచ్చేవారని దానిని అందరూ గుర్తించాలని అన్నారు. అదేవిధంగా శివాజీ తన రాజ్యంలో రైతుల సంక్షేమం కోసం కార్మికుల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు, సంక్షేమ విధానాలను తీసుకువచ్చి దున్నేవాడిదే భూమి అని భూమిని పంచిన చరిత్ర ఆయనకు ఉందని తెలిపారు. భారత దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత శివాజీని కొన్ని రాజకీయ పార్టీలు ప్రధానంగా బిజెపి ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ మత సంస్థలు ప్రజల ఓట్లు కొల్లగొట్టడానికి తప్పుడు సూత్రీకరణలు చేస్తున్నారని దానిని ప్రజలు గమనించాలన్నారు.జ్యోతిరావు పూలే,డాక్టర్ అంబేద్కర్, గోవింద్ పన్సారే లాంటి మహనీయులు శివాజీ వాస్తవ చరిత్రను తీసుకువచ్చే ప్రయత్నం చేశారని చత్రపతి శివాజీ లక్ష్యాలు, శూద్ర కులాలకు రాజ్యాధికారం, రైతుల, కార్మికుల సంక్షేమం కోసమే ప్రజలు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు భాతరాజు నరసింహ, మధు అరుణ్ నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక) :**ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని ప్రధాని కూడలిలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ..శివాజీ మొగల్ ల సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి హిందూ సామ్రాజ్యాన్ని గెలిపించిన మరాఠ యోధుడని కొనియాడారు.ఛత్రపతి శివాజీ పోరాటం స్ఫూర్తిదాయకమని,యువత ప్రతి ఒక్కరూ శివాజీ జీవిత చరిత్రని స్ఫూర్తిగా తీసుకొని నేటి భారతదేశంలో హిందువులపై జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవిరెడ్డి నాగిరెడ్డి,కాల్వ సైదులు, జింకల భాస్కర్,సరికొప్పుల నాగేశ్వరరావు,ఉప్పెల్లి ప్రవీణ్,



కొణతం నాగిరెడ్డి,ఎడవెల్లి అరుణ్,అంబటి నాగేశ్వరరావు, కాలం నాగయ్య,రాజేష్ రెడ్డి,శంకర్ రెడ్డి,వీరబాబు,తాళ్లూరి రమేష్, కాంపెల్లి నారాయణరెడ్డి,మోహన్ రెడ్డి,ఉరిముళ్ల రామ్మూర్తి,మెట్టు శ్రీను,శ్రీనివాసరెడ్డి,శేఖర్,నరి నాయక్,శ్రీకాంత్ పాల్గొన్నారు

# యువకులు చత్రపతి శివాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు ఏగుర్ల శ్రీనివాస్**



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 19 ఫిబ్రవరి :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు ఏగుర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 16 వ శతాబ్దంలో ముస్లిం ప్రభువులైన ఆదిల్షా, ఔరంగజేబు నుండి హిందూ సమాజాన్ని కాపాడిన మహెూన్నతమైన వ్యక్తి ఛత్రపతి శివాజీ అన్నారు. చత్రపతి శివాజీ గురువు అయిన సమర్థ రామదాసు యుద్ధ నైపుణ్యాలను, ఆర్థిక శాస్త్రం,రాజనీతి శాస్త్రం, పరిపాలన శాస్త్రం అనేక విషయాలను నేర్పించారు అన్నారు. శివాజీ తల్లి అయిన జిజియా మాత రామాయణం మహాభారతం లోని విషయాలను నేర్పించేది అన్నారు. ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులు, గురువులు, యువకులు చత్రపతి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో భజరంగ్ దళ్ మండల అధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్, జిల్లా పర్యావరణ సంయోజక్ బత్తిని అంజన్న మహేష్, కిషన్,నాగరాజు,మామిడి రాజు,గడ్డం రవీందర్ రెడ్డి,నారెడ్డి కిషోర్,సంతు,మ్యాకల మల్లేశం,దుద్దెడ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా :**హిందూ రాజ్యాన్ని దశ దిశల వ్యాపింపజేసిన గొప్ప పోరాట యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ అన్నారు. బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల సందర్భాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు,జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ హాజరై చత్రపతి శివాజీ కాంస్య విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,చరిత్రలో గొప్ప జాతీయవాదిగా..హిందూ ధర్మ రక్షకుడిగా నిలిచాడన్నారు, శివాజి కి మహిళలంటే అపారమైన గౌరవం అని, నేటి యూవత చత్రపతి శివాజీ మహారాజ్ ని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, కాషాబోయిన మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# బస్సు లో ప్రయాణిస్తూ వ్యక్తి మృతి




**మనప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి :** బస్సులో ప్రయాణిస్తూ గుండెపోటుకు గురై మృతి చెందిన అయ్యప్ప 45 శ్రీకాళహస్తి నుండి తడ వెళుతున్న కాళహస్తి ఆర్టిసి డిపో బస్సు ఎక్కిన అయ్యప్ప కాళహస్తి నుండి చెన్నై వెళుతున్న బస్... మృతుడు తడ కు టికెట్ తీసుకొని ప్రయాణిస్తున్న సందర్భంగా బి.ఎన్ కండ్రిగ కరాణి మిట్ట వద్ద ఒక్కసారిగా గుండే పోటుకు గురై అయ్యప్ప ప్రయాణిస్తున్న బస్సులోని మృతి చెందడం జరిగింది, మృతుడు అయ్యప్ప కాళహస్తి మండలం మాద మాల దళిత వాడ అని ఆధార్ లో ఉంది..సమాచారం అందుకున్న వరదయ్యపాలెం పోలీసులు హుటాహుటిన వరదయ్యపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకు చేరుకొని వివరాలను సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

# 50 టన్నుల ఇసుక డప్పును స్వాధీనం చేసుకున్న పోలీసులు



**మన ప్రజా ప్రతినిధి మండల్ :** అక్రమంగా ఇసుకను డంపు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. సిద్దిపేట టాస్క్ ఫోర్స్, కుకునూరు పల్లి పోలీసులు అక్రమ డంపును స్వాధీనం చేసుకొని నిందితుని అదుపులోకి తీసుకున్నారు, ఈ సంఘటన వెలికట్ట గ్రామ శివారులో రమేష్ అనే వ్యక్తి రహస్య ప్రదేశాల్లో అక్రమంగా ఇసుకను డంపు చేస్తూ ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారు.నమ్మ దిగిన సమాచార మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి 50 టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. కుకునూరు పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. గ్రామాల్లో పేకాట గంజాయి తదితర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు గుర్తిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. అనుమతులు లేకుండా ఇసుకను మట్టిని మొరం రేషన్ బియ్యాన్ని రవాణా చేసే వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# పదవ తరగతి అంతర్గత మార్కుల మూల్యాకనం పరిశీలించిన విద్యాధికారులు



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 19 :**మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని కరీం నగర్ ప్రభుత్వ పాఠశాల లో 10వ తరగతి అంతర్గత మార్కుల మూల్యాంకన పత్రాలను పరిశీలించిన మండల విద్యాధికారులు. వచ్చే నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల కోసం విద్యార్థుల అంతర్గత మూల్యాంకణం కోసం జిల్లా అధికారుల ఆదేశాలతో రెడ్డి పల్లి గజేటెడ్ హెచ్ ఏం గంగ బాయి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ధనుంజయ్, రాజులు,విద్యార్ధుల మార్కుల జాబితాను పారశీలించారు, అనంతరం విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో కరీం నగర్ పాఠ శాల ప్రధానోపాధ్యాయులు గంగారావు, ఉపాధ్యాయులు జగన్ లాల్,పెంటగౌడ్,విజేందర్ రెడ్డీ,కృష్ణమూర్తి, సంధ్యా రాణి, సునీత, వాణి తదితరులు పాల్గొన్నారు

# పట్టభద్రులఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రసన్న హరికృష్ణ ని గెలిపించండి

**బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ బోడపట్ల ఈశ్వర్**



**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట అర్బన్ 19 ,బుధవారం:** బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలో జరిగిన పార్టీ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ బోడపట్ల ఈశ్వర్ హాజరై మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బహుజన్ సమాజ్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బలపరచాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. గతంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేసి ఎంతోమంది పేద విద్యార్థులకు నిరుద్యోగులకు బాసటగా నిలిచి నిరుద్యోగుల పక్షపాతిగా ఉన్న ప్రసన్న కృష్ణ గారిని మొదటి ప్రాధాన్యత ఓటు గెలిపించాలని ఈ సందర్భంగా ఈశ్వర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామ్ కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు లింగంపల్లి యాదగిరి, జక్కుల వెంకట్, జిల్లా ఇంచార్జ్ దేగల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు కటికల ఓం ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల శంకర్, జిల్లా కార్యదర్శి కొండనోళ్ళ నరేష్ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ ,దుబ్బాక నియోజకవర్గ అధ్యక్షుడు పోతారం రాజు, సిద్దిపేట అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సంపత్ పంగా బాబు, మొండి కరుణాకర్, సిద్దిపేట రూరల్ మండలం అధ్యక్షుడు కర్రె హరికిరణ్, జరిపోతుల రవీందర్ స్థానిక బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# దళితులకు బహుజనులకు అన్యాయం చేస్తే మరో భూ పోరాటం తప్పదు

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు**



**నేరేడుచర్ల( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ) :**దళితులు బహుజనులకు అన్యాయం చేస్తే మరో భూ పోరాటం తప్పదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు అన్నారు.
నేరేడుచర్ల మండలం ఫత్తె పురం గ్రామంలో దళితులకు బహుజనులకు గత 70 సంవత్సరాల క్రితం ఆనాటి సిపిఎం పార్టీ పోరాట ఫలితంగా ఇండ్ల స్థలాల కోసం పేదల సేద్యం కొరకు దానం చేసిన భూమిని తిరిగి బలవంతంగా తీసుకోవాలని చూడడం సరి సరైన పద్ధతి కాదని అన్నారు. బుధవారం పత్తేపురం గ్రామంలోని సర్వేనెంబర్ 258, 249 లో నిర్మించిన ఇండ్లను తిరిగి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రెండు సర్వే నెంబర్లలో దళితులకు 150 మంది ఇండ్లు నిర్మించి 70 సంవత్సరాలు అవుతుందని గత ప్రభుత్వాలు అనగా 1986 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వంలో 70 ఇండ్లు నిర్మించారని 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను 80 నిర్మించి ఇచ్చారని అప్పటినుండి ఇప్పటివరకు వారు నివాసం ఉంటూ గ్రామపంచాయతీ రికార్డులలో దళితులు, బహుజనులు ఇంటి పనులు కడుతున్నారని, కరెంటు మీటర్లు ఉన్నాయని అన్నారు. ఈ 70 సంవత్సరాల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయల కేటాయించి సిసి రోడ్లు, సిసి డ్రైనేజీలు నిర్మించారని అన్నారు. అంతేకాకుండా రెండు అంగన్వాడీ కేంద్రాలు, ఒక ప్రైమరీ స్కూలు, రామాలయం, వాటర్ ట్యాంకులు ప్రభుత్వం నిర్మించిందని అన్నారు. గ్రామ రికార్డులలో దళితుల బీసీల పేర్ల మీద రికార్డులో నమోదయ్యాయిని ఇక్కడ నివాసం ఉంటున్న వారు నిరుపేద దళితులని భూమిలేని నిరుపేదలన్నారు. 258 సర్వేనెంబర్ లో 18 ఎకరాల 14 గుంటల భూమి మరియ249 సర్వే నెంబర్లు రెండు ఎకరాల భూమి ఫత్తేపురం గ్రామ వాసి అయిన ధార కేశవరావు మనమరాలు ప్రమీలమ్మ సంజీవమ్మ అందరూ కలిసి సుమారు 27 ఎకరాల భూమిని నిరుపేద దళితులకు బహుజనలకు ఇళ్ల స్థలాలకు, సాగుభూములకు దానం చేశారన్నారు. అప్పుడు దానం చేసిన భూమిని నేడు ఆయన కుమారుడు రాధాకృష్ణ దళిత బహుజనులకు నోటీసులు ఇప్పించడం సరైన చర్య కాదని అధికారులు స్పందించి నిరుపేదలకు న్యాయం చేయాలని కోరారు. దళితులకు అన్యాయం చేయాలని చూస్తే మరో సాయుధ పోరాటం భూ పోరాటం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. వెంటనే ఈ చర్యలను మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్ సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు మండల నాయకులు మచ్చ సోమయ్య ఆరే వెంకటయ్య, అల్వాల శ్రీధర్ మడుపు దేవయ్య, సిరికొండ శ్రీను, బొమ్మ కంటి సైదులు, ఆరే వెంకయ్య ,మచ్చ బిక్షం, కొప్పుల మల్లారెడ్డి, శేఖర్ రెడ్డి, కళావతి, సత్యం, మత్సభాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలు



**మనప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి మండలం:** అంగరంగ వైభవంగా ఛత్రపతి శివాజీ 395వ జయంతి వేడుకలుశ్రీకాళహస్తి పట్టణంలో విశ్వహిందూ పరిషత్ నేతృత్వంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ, విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయం సేవక్,భజరంగ్ దళ్,అఖిల భారత విద్యార్థి పరిషత్,పుర ప్రముఖులు మరియు వివిధ పాఠశాలల విద్యార్థినీ,విద్యార్థిలు, ప్రయిఎేటు స్కూల్ పిల్లలు, బాయ్స్ హై స్కూల్ ఎన్.సీ.సీ. పిల్లలందరూ కలసి భారీ ఎత్తున ర్యాలీగా స్థానిక బెరువారి మండపం నుంచి బయలుదేరి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని ఉరేగింపుగా నాలుగు మాడ వీధులలో ప్రదర్శ చేస్తూ ఛత్రపతి శివాజీ మహారాజ్ కీ జై, భారత మాతకీ జై అంటూ, నినాదాలు చేస్తూ కోలాహలంగా శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు నాలుగు మాడా వీధుల్లో ఊరేగుతూ విజయవంతంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మరియు భరణి కృష్ణ గారు పాల్గొన్నారు. ఈ సందర్భం గా కోలా ఆనంద్ మాట్లాడుతూ " దేశ ధర్మ పరిరక్షణ కోసం ఆనాడు ఛత్రపతి శివాజీ ఐతే ఈ రోజులలో నరేంద్ర మోదీ అసంపూర్ణంగా మిగిపోయిన వాటిని ఇప్పుడు నరేంద్ర మోదీ గారి నేతృత్వంలో భారతదేశాన్ని 2047 కి ప్రపంచంలో అత్యంత శక్తవంతమైన దేశంగా అవతరించే దిశగా ఇప్పటి నరేంద్ర మోదీ సంకల్పమని కోలా ఆనంద్ వెల్లడించారు. ఛత్రపతి శివాజీ ఆశ యాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో కొనసాగించాలనే ఉద్దేశ్యంతో నే యావత్ ప్రపంచ హిందూ బంధువులందరూ వారి జయంతి వేడుకలను జరుపుకుంటున్నారు. వారు హిందూ ధర్మ పరిర క్షణకు చేసిన సేవలు మరువలేనివి అని కోలా ఆనంద్ అన్నారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయం సేవక్, భజరంగ్ దళ్, భారతీయ జనతా పార్టీ నాయకులు భరణి కృష్ణ,బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్,జిల్లా కార్యదర్శి మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి,బాల సుబ్రహ్మణ్యం,కె. సుబ్రమణ్యం రెడ్డి, సురేష్,సుబ్రమణ్యం, దొరబాబు, ఎస్వీ రమణ, మండల అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, వేడం కృష్ణయ్య, బాగీర్తి వెంకటేష్,సొట్ట సుకుమార్, శ్రీపురం సుధాకర్, కొండేటి గోపాల్, ఎల్. గోపాల్, కోనేటి అయ్యప్ప, పుణ్యం డిల్లీ, కనపర్తి రవి తేజ, కటికం చెందు రాయల్, భరత్ నాయుడు, యుగంధర్, యతీష్, సింగమాల కుమార్, బిందు కుమార్, డిల్లీ, సిద్ధా శ్రీనివాస్, చైతన్య, గిరిధర్ సాయి, నాని, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# మోర్గి ఆదర్శ పాఠశాలలో ప్రత్యేక తరగతులు ఏది?

**మనప్రజాప్రతినిధి// నారాయణఖేడ్:నాగల్ గిద్ధ, ఫిబ్రవరి13 :** ప్రభుత్వ బడిలో చదువుతున్న పిల్లలందరూ బీద కుటుంబాలకు చెందిన వారే అనేది జగమెరిగిన సత్యం నాగల్ గిద్ద మండలం మోర్గి ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం 8 గంటలకు ప్రత్యేక తరగతులు ప్రారంభం కావలసి ఉన్నది విద్యార్థులు సమయపాలన స్కూల్ కు వచ్చిన ఉపాధ్యాయులు మాత్రం 8:30 నుంచి 9 గంటల వరకు పాఠశాలకు వస్తున్నారని వపోతున్నారు తమ పిల్లలు హడావుడిగా రెడీ చేసి స్కూల్ పంపిస్తుంటే టీచర్లు మాత్రం ఆలస్యంగా రావడం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు మరోవైపు ప్రభుత్వం ప్రత్యేక ఆదేశం 10 వ తరగతి విద్యార్థులకు సాయంత్రం 4 గంటలకే ప్రత్యేక తరగతి నిర్వహించవలసిన ప్రత్యేక తరగతి మొరిగిలో మాత్రం 3 గంటలకే ప్రారంభమవుతున్నాయని విద్యా ర్థులు తెలిపారు సాయంత్రం 4 గంటలకు విద్యార్థులకు ఇంటికి పంపిస్తున్నారు అని విద్యార్థులు తెలిపారు ప్రిన్సిపల్ సువర్ణకు వివరణ కోరగా బస్సు సౌకర్యం లేక విద్యార్థులకు 4 గంటలకే స్నాక్స్ అందించి ఇంటికి పంపిస్తున్నామని అన్నారు ఉన్న మోర్గీ గ్రామంలో 25 మంది విద్యార్థులు పదవ తరగతి చదువుతున్నారు వారికి కూడా 4 గంటలకే పంపిస్తున్నారని ఉపాధ్యాయు లు కూడా వెళ్తున్నారని విద్యార్థులు తెలిపారు విద్యార్థులకు పరీక్ష దగ్గర పడుతున్న సమయంలో ప్రిన్సిపల్ విద్యార్థుల ఆకాంక్ష నెరవేర్చడం లేదు అంటున్నారు పాఠశాల ఉన్న గ్రామంలో విద్యార్థులు 25 మంది ఉన్న ప్రత్యేక తరగతులు నిర్వహించడం లేదని విద్యార్థులు తెలిపారు ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రత్యేక తరగతులు జరిగేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రు లు కోరుచున్నారు.

